# నేను మామూలు మనిషిని



ఎస్.ఎస్. మణ్యం

'మామా! మరోసారి ఆలోచించు' అంది రత్తమ్మ వరహాలుకి అన్నం పెడుతూ.

'ఏటే ఆలోచించేది దొర సెప్పేడు సెయ్యాల్సిందే.'

'అదికాదు మామా...' రత్తమ్మ వరహాలు మొహం చూచి ఆగిపోయింది.

'రత్తీ! నేనోమాట సెప్తా వింటావా. మనకియ్యాల కూడూ, గుడ్డా దొరుకుతోందంటే అది దొర సలవే. ఏ అమ్మకి పుట్టినానో తెలియదుకాని దొరే చిన్నప్పటి నుండీ నా బాగోగులు సూసాడు. అలాటిది ఆయన సెప్పింది సెయ్యకపోవడం నాకిట్టం లేదు. అందులో వాళ్ళే ప్రత్యేకంగా సెప్పాడు' అన్నాడు వరహాలు అన్నం కలుపుతూ.

కాసేపున్నాక మళ్ళా వరహాలే అన్నాడు 'పయిగా ఆళ్ళకి తర్వాత దొర సాయం సేస్తానన్నాడే.'

'ఏమో మామా గొప్పోళ్ళమాటలు.'

'నోర్మయ్యేస్ దొరెప్పుడూ మాట తప్పడు.'

రత్తమ్మ ఒక నిట్టూర్పు విడిచింది.

నల్లటి బలిష్ఠమయిన శరీరం, ఎర్రటికళ్ళు, బుర్రమీసాలు, వంకీలజుత్తు, చెయ్యెత్తు మనిషి వరహాలు. చలమయ్య దొరకు నమ్మినబంటు. ఆ ఊళ్ళో కాడికి సెంపాస్తున్నాం.

అన్నం తిని వరహాలు పైజమా లాల్చి వేసికొన్నాడు చేతి సంచిలో కావలసినవి వేసికొని 'తలుపేసుకో రత్తీ' అని అరిచి బయట పడ్డాడు.

'ఏటి మామా! రేతిరి బయలుదేరావ్' అని పలకరించాడు వీధి మొగనవున్న కిళ్ళీ కొట్టులోంచి రంగన్న.

'ఆ! పనుందిలే, ఓకట్ట కరింబీడి అందుకో' అన్నాడు వరహాలు దగ్గరున్న గెంలో అరిటిపండు తీసికొంటూ.

'మీ దొర సుక్క కావాలన్నాడా' అన్నాడు నవ్వుతూ రంగన్న బీడికట్ట అందిస్తూ.

వరహాలు అక్కడ వున్న గడియారంలో టైము చూస్తూ రంగన్న ప్రశ్నకి జవా బివ్వలేదు. టైము పది గంటలయింది. ఇంకా ఒకగంటయినా అవ్వాలి తను బయలు దేరడానికి. అలా అనుకొని బీడీలు అందు కొని ఒకటి వెలిగించి అక్కడే బెంచిమీద కూలబడ్డాడు వరహాలు.

'ఏంటి మామా! ఏదో ఆలోచన చేస్తున్నావ్' అన్నాడు రంగన్న ఎలా అయినా వరహాలుని కబుర్లలో దించాలని.

'ఆ! ఏం లేదులే' అని తన ఆలో చనలో వున్నాడు వరహాలు. ఇద్దరు కాలేజి కుర్రాళ్ళు ఏదో మాట్లాడుకుంటూ అక్కడికి వచ్చారు.

'రెండు కిళ్ళీలు కట్టవోయ్' అని రంగన్నతో చెప్పాడు వాళ్ళలో ఒకతను.

ఇద్దరూ వరహాలు ఎదురుగా బెంచి మీద కూర్చొన్నారు.

'మనం ఇందాక చదివినకథే తీసుకో' అంటూ, మొదలెట్టాడు ఒకడు. వాళ్ళిద్దరూ అంతకుముందరే ఏదో విషయం చర్చిస్తున్నారులా వుంది అదే తిరిగి మొదలు పెట్టారు.

రెండవ అతను ప్రశ్నార్థకంగా చూసాడు.

'అంటే ఆ కథలో యజమాని ఆ పిల్లపిల్లను వీధిలో పడేయమంటే ఆ నౌఖరు వీధిలో పడేయకుండా దాన్ని ప్రక్కవాళ్ళ యింట్లో పడేశాడుకదా...' అని ఆగాడు మొదటి అతను.

'అయితే...' అన్నాడు రెండవ అతను.

'అంటే యజమాని చెయ్యమన్నపని తూ. చ. తప్పకుండా చెయ్యాలంటే ఆ పిల్లపిల్లను వీధిలో పడేయాలి. అలా

చేస్తే ఏ కుక్కయినా దాన్ని చంపేయచ్చు. కాని యజమాని చెప్పింది ఎంత మృగీవాజ్ఞ అయినా అతనిలో మానవత్వం అలా చెయ్యడానికి అడ్డుపడింది. ప్రక్క వాళ్లింట్లో దాన్ని వదేయడంవల్ల దానికి బ్రతకడానికి ఇంకా అవకాశం కల్పించా డన్నమాట అలా అని యజమాని చెప్పింది చేసి తన విధి నిర్వర్తిస్తూ తను మనిషి అని నిరూపించుకొన్నాడు ఆ నౌఖరు' అన్నాడు మొదటి అతను 'అంటే నియతం కురు కర్మత్వం— అన్నది మానవతా పరిధిలోనే చెయ్యాలంటావ్' అన్నాడు రెండవ అతను.

ఇంతలో రంగన్న కిళ్లీలు కట్టి ఇచ్చాడు. వాటికి డబ్బు ఇచ్చి ఆ యిద్దరూ అక్కడినుంచి వెళ్లిపోయారు... 'అసలు గీతలో చెప్పింది...' అంటూన్న మొదటి కుర్రాడు కంఠం దూరాన్న వినిపిస్తోంది. వరహాలుకి వాళ్లు మాట్లాడుకొన్నది ఏమీ అర్థం అవ్వలేదు. అలాగే ఆలోచిస్తూ ఇంకో బీడీ వెలిగించాడు ఇంతలో ఓ పదేళ్ల కుర్రాడు వచ్చి ఓడక్కాను పెట్టె తీసికొని అందులో ఒకటి వెలిగించుకొంటూ అక్కడినుంచి వెళ్లిపోయాడు.

వరహాలు ఆ అబ్బాయి వెళ్లిన వయిపు చూస్తూ 'ఏం రంగన్నా! ఇలాటి కుర్ర నాయాళ్లకి అమ్మకపోతేనేం ఇంత సిన్న వయస్సునుంచి ఎలా పాడయిపోతున్నాడు' అని అన్నాడు

'అలా అనుకొంటే నేను యాపారం చేసేదెట్లా మామా' అన్నాడు రంగన్న.

'అదీ నిజమేలే' అంటూ వరహాలు మళ్లా గడియారంకేసి చూసాడు ఓ పావు గంట మాత్రం అయింది తను అక్కడికి వచ్చి.

ఇంతలో ఒకడు తూలుతూ వచ్చాడు కొట్టుదగ్గరికి. రంగన్న కొట్టునుంచి బయటికి వచ్చి పడిపోతున్న అతన్ని పట్టుకొని, 'ఏంటి అప్పన్న డోసు ఎక్కువయిందిలా వుంది ఇంటికి ఎల్లి పడుక్కో' అని అన్నాడు.

'ఓడురా నాకు సెప్పేది. ఇయ్యాల మూడూ ఒకటికి ఒకటీ మూడు వచ్చింది కాని లాపోతేనా:' అంటూ అక్కడే కూల బడ్డాడు'

వరహాలు వాణ్ని చొక్కా పట్టుకొని పైకి ఎత్తి 'పోరా! ఇంటికి పో. కాస్త వళ్లుతాగి తొంగో' అని కోపంగా తోసాడు. ఏదో గొణుక్కుంటూ అక్కడనుంచి పోయాడు అప్పన్న.

'ఎదవ నాయాళ్లు కూటికి లేదుగాని బ్రాకెట్టుకి మాత్రం తయారు' వరహాలు కోపంగా అన్నాడు ఆ త్రాగుబోతు వెళ్లిన వైపు చూస్తూ. కొంతసేపయిన తర్వాత, ఇంక ఎవ్వరూ వచ్చేటట్టు కనపడకపోతే కొట్టు మూసేసే ప్రయత్నంలో వున్నాడు రంగన్న. కొట్టు సర్దుతూ వరహాలుతో అన్నాడు.

'మీ దొర ఎలక్షన్ల హడావుడి ఎలా గుంది మామా.'

వరహాలు మాట్లాడలేదు.

'మీదొర నెగ్గుతాడంటావా'

'ఏమో'! అన్నాడు వరహాలు.

'ఆ! అదికాదులే లేబరు అంతా అవతలి వాడికే వేసేటట్టున్నారేం' అన్నాడు రంగన్న.

వరహాలు ఎంతకీ ఆవిషయం మాట్లాడక పోయేటప్పటికి రంగన్నకి విసుగొచ్చి 'సరేమామా నే వెళ్తా కాతాలో రాసేసులే' అంటూ కొట్టు మూసేసి వెళ్లిపోయాడు. వరహాలుకూడ అక్కడనుంచి బయలు దేరాడు—

రాత్రి పదకొండు గంటలయింది. ఊరంతా మాటు మణిగింది. దూరాన్న మెయిన్‌రోడ్‌లో రిక్షాల చప్పుళ్లుతప్ప ఏమీ సందడి లేదు పగలంతా ఎండవేడిమి భరించినందువల్ల అప్పటికే అందరూ ఆరు బయట పడక వేశారు ఊరి పొలిమేరలకు వచ్చాడు వరహాలు. ఇంకో మైలు పోతే హరి జనవాడ వస్తుంది. జేబులోంచి ఇంకోబీడి తీసి వెలిగించి వడివడిగా అడుగులు వేస్తు న్నాడు. దొర చెప్పింది గుర్తుకు వచ్చింది. 'వరహాలు! ఈపని నువ్వే చెయ్యాలి. రెండో కంటివాడికి తెలియకూడదు. చాలజాగ్రత్త. ఏమాత్రం పట్టుపడినా మనిద్దరి ఎముకల్లో సున్నం లేకుండా కొడ్తారు.' కాని దొర ఎత్తు ఏమిటో తనకి అర్థమవ్వలేదు. ముందర అసలీపని సెయ్యడం ఎందుకు తర్వాత వాళ్లకి సాయంపడడం ఎందుకో ఏంటో! ఈపెద్దోళ్ల ఎత్తులు చాల గమ్మత్తుగా వుంటాయి. ఏదయినాదొర ఈసారి నెగ్గాలి. ఇలా అనుకొంటూ వరహాలు వాడ దగ్గరకి వచ్చేశాడు. రోడ్డువదలి తోటల్లోంచి దారి పట్టాడు.

ఆవాడలో ఓ ఏభయి గుడిసెలున్నాయి. అందులో ఓ దాంట్లో వాళ్లనాయకుడు సుబ్బారావు గారుంటున్నారుట. 'ఆయన్ని గురించి అందరూ చాల గొప్పగా చెప్తారు. ఆయన అసలు బ్రాహ్మణుడట. కాని గాంధీ గారికి శిష్యుడై హరిజనోద్ధరణ ఉద్య మంలో పని చేసి వాళ్లతోపాటే ఆవాడలో వుంటున్నారుట.

వరహాలు ఎవ్వరకీ కనపడకుండా గుడి శల దగ్గరికి వచ్చాడు ఇంతలో వీధిలో ఒక కుక్క అరిస్తే ఓమామిడి చెట్టు వెనక్కాల దాంకొన్నాడు

ఓ పదినిమిషాలు అలాగే వున్నాడు. కాసే పటికి అంతా నిశ్శబ్దమయింది. చేతి సంచిలో ఉన్న పెట్రోలు డబ్బా తీశాడు. మెల్లగా ప్రాక్కుంటూ ఓ గుడిశ వెనక్కి వెళ్లాడు. చీకటి రాత్రులవడం మూలాన్ని వరహాలపని సులువయింది. గుడిసె తాటా కుల మీద పెట్రోలు చల్లాడు. జేబులోంచి అగ్గిపెట్టెతీసి ఒకపుల్ల వెలిగించి దాని మీదవేసి ఒక్క పరుగు తీసాడు. చాలాదూరం వచ్చాక వెనక్కితిరిగి చూసాడు వరహాలు. అసలే తాటాకు గుడిశలు. అందులో ఎండకు ఎండి వున్నాయి. ఇట్టే అంటు కొన్నాయి.

ఊరినుంచి కొంతమంది జనం హరిజన వాడకేసి పరిగెత్తుతున్నారు. వరహాలు ఏమీ ఎరగనివాడిలా వాళ్లలో ఒకణ్ని 'ఏటయిందిబాబూ' అని అడిగాడు.

'కళ్లు లేవయ్యా నీకూ అక్కడ తగల బడి పోతుంటేను' అంటూ పరిగెత్తాడు అతను

వరహాలుకూడ వాళ్లతోపాటు పరి గెత్తాడు. ఇప్పుడు ఎవ్వరికీ అతనిమీద అనుమానం రావడానికి అవకాశం లేదు.

వరహాలు అక్కడికి వెళ్లేటప్పటికి దాదాపు ఆవాడంతా మంటలతోనిండివుంది. మంటల్ని ఆర్పడానికి జనం విశ్వప్రయత్నం చేస్తున్నారు. కొందరు నూతులలోంచి నీళ్లుతోడి మంటలమీద పోస్తున్నారు. కొందరు ఇసుక చల్లుతున్నారు. సుబ్బా రావుగారు అప్పటికే ఫైరింజన్లకి కబురు పంపారు. కాని అవి వచ్చేటప్పటకే అంతా బూడిదై పోవచ్చు. పిల్లలు, కొందరు ఆడ వాళ్లు భయంతో ఏడుస్తున్నారు. మగ వాళ్లు సాధ్యమైనంతవరకు సామానులు బయట పడవేసే ప్రయత్నాలలో వున్నారు. మొత్తంమీద అక్కడ పరిస్థితి చాల భయం కరంగా వుంది. ఇంతలో సుబ్బారావుగారింటి ముందు అందరూ హాహాకారాలు చేస్తున్నారు.

## లిట్ క్విజ్ నెం. 44 – 18 క్లూలు.

1. మానవుడు ఎంత ఎక్కువ శక్తిని యోగ్యతను/ఉపజ్ఞతను కలిగియున్నా సరే ఇతరులు అతనికి ఏమి చేస్తారో దాన్నిబట్టే సఫలత సిద్ధించుతుంది.

2. సఫలత ఇద్దరు చాల సామాన్య తల్లిదండ్రుల సంతానం సమయపాలనా శక్తి మరియు కచ్చితం/సంగతం.

3. మనం యుక్తిగా నుండవలసిన వాళ్లం; కాని యుక్తతకంటె చాల ఎక్కువ పట్టుదలగా / స్వాభావికంగా వుంటున్నాం.

4. సుందరతా / దివ్యతా భావం తనంతట తనే వికసించదు అది మన చేతనయందు గుప్తరూపంలో సంభవనీయమై వుంటుంది.

5. సంకటమయ ప్రపంచంలో మనం శుద్ధ అస్తిత్వంగా/సంపూర్ణ సమ్మతిగా నుండ గోర్తాము.

6. ప్రతి కల్పన, ప్రతి క్రొత్తగా కనిపెట్టబడి సంయోగ / ఏకాగ్రచిత్తతా ఫలితమే అయివున్నది.

7. మేలు మరియు దయాభావం / సమ్మతిగల ఆదర్శ వ్యక్తుల మనస్సులను జయించుటకు చాల కాలం పట్టినవి.

8. మానవునికి లోభము / దరిద్రము కలిగించు నంత కష్టం, అవమానం మరేదీ కలిగించజాలదు.

9. నైతికతావాదులు తరుచుగా సద్గుణ విలువను అతిశయంగా ప్రశంసింతురు. సందేహం లేదు. ఎందుకనగా, అన్ని వస్తువులలో దాని స్వతఃస్ఫూర్త అగత్యత/వాంఛ అత్యల్పమై యుండును.

10. మానవజాతి అంతయు గాకపోయినా ఆధునిక ప్రపంచం అంతయు వినాశం / నిరాశ నుండి రక్షింపబడవలెనంటే శరవేగంగా పనిచేయుట ఈ తరమునకు అవసరం.

11. మానవులకు సమానంగా భోజనం, ఆశ్రయం, లేక వస్త్రాలను ఇచ్చుటవల్ల వారు సమానులు / నీతిమంతులుగా కావింపబడజాలరు.

12. ప్రతి యుగంలోను శ్రద్ధ / సత్యం తన మార్గమును వెదకొన్నది.

13. మన భాషలేగాక మన సాహిత్యాలు కూడ ఈనాడు భావార్థకంగా విదేశీ/ముక్తం అయివున్నవి.

14. యుద్ధం జీవశాస్త్రీయావశ్యకతా/సామాజిక అనివార్యతా లేక వట్టి ఒక దోషిత నిబంధనము / క్రొత్త కల్పన అయి వున్నదా?

15. చరిత్రయందు అత్యంత ఘన వ్యక్తులు తమ ఆత్మాధికారములను నైతికతా / ఆగత్యతా ఆజ్ఞలను శిరసావహింప యత్నించారు.

16. శ్రేష్ఠ నవన్యాసాలు / ప్రయాణాలు యందు అత్యంత స్వల్ప ప్రయాస వుండును.

17. అత్యధిక సుఖ భోగాల కలవాటుపడిన వ్యక్తికి సహజ వివేకీ/ఆధ్యాత్మిక జీవనమందు ఇచ్ఛ కలుగుట దుర్లభం.

18. మంచి సాహిత్యం జీవన భావమును, దాని గంభీరతను, రచనా ప్రభావాన్ని పునరుద్ధరిస్తుంది / ప్రకటిస్తుంది.

## No. 44: 18 CLUES

1. No matter how much force and **Ability / Originality** a man may have, his success is created by what others do for him.
2. Success is the child of two very plain parents--punctuality and **Accuracy / Consistency.**
3. We are supposed to be reasonable - but we are much more **Assertive / Instinctive** than reasonable.
4. The sense of **Beauty / Divinity** does not develop spontaneously. It exists in our consciousness in a potential state.
5. We long, amid a troubled world, for perfect **Being / Understanding**
6. Every invention, every new discovery is purely the outcome of **Coincidence / Concentration**
7. The ideals of goodness and **Compassion / Concord** take a long time to conquer the minds of the people.
8. Nothing brings man so much suffering and humility as **Cupidity / Poverty!**
9. The value of virtue is often overstressed by moralists, no doubt because, of all goods, It is least an object of spontaneous **Demand / Desire.**
10. It is necessary for this generation to work at high speed if the whole of the modern world, if not the whole of humanity; is to be rescued from **Destruction / Frustration.**
11. Men cannot be made **Equal / Moral** by giving them equal amount of food, shelter or clothing.
12. **Faith / Truth** has made its way in this world from age to age
13. Not only our languages, our literatures also are **Foreign / Free** in spirit to-day.
14. Is war a biological necessity, a socio'ogical inevitability or just a bad **Institution / Invention?**
15. The greatest in history have endeavoured to obey their own commands and the commands of **Morality / Necessity.**
16. The best **Novels / Travels** involve the least strain.
17. A person addicted to excessive pleasures is hardly a candidate for a spontaneously **Rational / Spiritual** life
18. Good literature **Recreates / Reveals** the sense of life, its weight and texture.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంధకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరు వేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంధకర్తలు, వారి పుస్తకముల పేర్లు జవాబు యొక్క సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ సీక్రెట్‌లో ప్రచురింపబడును.

## …మహామహుల మడిసిని

వరహాలు అందరితోపాటు అక్కడికి పరిగెత్తాడు. సుబ్బారావుగారి భార్య నేలమీద పడి ఏడుస్తోంది. ఆయన ఆవిడని గట్టిగా పట్టుకున్నారు.

'నా బాబు! నా బాబు! రక్షించండి...' అంటూ కంఠంపోయేలా ఏడుస్తోంది ఆవిడ. ఎవ్వరికీ ఏమి చెయ్యడానికి తోచడం లేదు. మంటలు ఆ యింటిని పూర్తిగా ఆక్రమించాయి. ఆ కాలిపోతున్న యింట్లో సుబ్బారావుగారి ఏకైక సంతానం అయిదేళ్ల అబ్బాయి ఉండిపోయాట్ట. వరహాలు ఆవిడకేసి చూశాడు. ఆ మొహంలోని ఆవేదన మిగతవాళ్ల మొహాలలోని నిస్సహాయత చూసేసరికి అతనికి ఏదో ఆవేశం ముంచుకొచ్చింది. అంతే లాల్చి విడిచిపారేసి ఒక్కసారి ఆ మంటల్లోకి దూకాడు, దగ్గరున్న జనం వారిస్తున్నా. అందరూ ఆశ్చర్యచకితులై ఆ మండుతున్న యింటికేసే చూస్తున్నారు. సుబ్బారావుగారి భార్యకూడ ఆందోళనగా చూస్తోంది అటువైపు. సుబ్బారావుగారు మనసులో దేవుణ్ని ప్రార్థిస్తున్నారు. కనీసం యితని జీవితాన్నయినా కాపాడమని. ఒక నిమిషం గడిచింది. ఆ యింటి కప్పు కూలింది. అందరూ హాహాకారాలు చేసారు. కాని మరుక్షణంలో వరహాలు పిల్లాడిని చంకనెట్టుకొని ఆ మంటలోంచి బయటికి దూకాడు. పిల్లాడినిచూసిన ఆ తల్లి మొహంలోని ఆనందం ఒక్కక్షణం చూసి కుప్పకూలిపోయాడు వరహాలు. అందరూ అతని చుట్టూ మూగారు. అతని ఒళ్లంతా కాలిపోయి వుంది. తలమీద గట్టిదెబ్బ తగిలి రక్తం కారుతోంది. మొఖమంతా బొబ్బలతో నిండిపోయి వుంది. దగ్గరున్న మామిడిచెట్టు క్రింద పడుకోపెట్టారు. వరహాలు ఒకసారి కళ్లుతెరిచాడు. అదే మామిడిచెట్టు! ఇంతలో సుబ్బారావుగారు వచ్చి వరహాలు చేతులు పట్టుకొని 'బాబూ! మీరెవరో కాని దేముడిలా వచ్చి అబ్బాయిని రక్షించారు' అన్నారు. వరహాలుకి ఆ కాలేజి కుర్రాళ్ళ మాటల్లోది కొన్నది కొద్దిగా ఇప్పుడు అర్థమయినదనిపించింది. సుబ్బారావుగారికేసి చూస్తూ ఏదో గొణిగాడు. ఎవ్వరికీ వినపడ లేదు. కాని వరహాలు అనడానికి ప్రయత్నించింది 'నేనూ మహాములు మడిసిని! బాబూ', అని.— ●